batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

1 అక్టోబర్ 2026
గురువారం

## కల్కి భగవాన్ కన్నుమూత

తనను తాను కల్కి భగవాన్ గా చెప్పుకున్న ఆధ్యాత్మికవేత్త కన్నుమూశారు. ఆయన వయస్సు 85 ఏళ్లు. కల్కి భగవాన్ అసలు పేరు విజయ్ కుమార్ నాయుడు. ఇటీవల కాలంగా ఆయన తీవ్ర అస్వస్థతో ఉన్నారు. చెన్నైలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు.

– వెబ్ డెస్క్, బతుకమ్మ



2 లో



# కుటుంబ పాలనా ? ప్రజా పాలనా ?

సిరిసిల్ల బహిరంగ సభలో కేసీఆర్ కుటుంబంపై నిప్పులు చెరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కెసిఆర్ ముఖ్యమంత్రి అయితే హరీష్ రావు, కేటీఆర్, ఎర్రబలి దయాకర్ రావు మంత్రులు అయితే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క మంత్రులు అయ్యారని, కుటుంబ పాలన కావాలో ప్రజా పాలన కావాలో ప్రజలు ఆలోచించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ధైర్యం, దైవం కలిసి వెలిసిన ప్రాంతం సిరిసిల్ల వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో దైవ చింతన, మన పూర్వీకులు నిజాం రజాకార్లపై చేసినవిరోచిత పోరాటానికి మీరు వారసులు అని గుర్తు చేశారు.సిరిసిల్ల అంటే సిరులకు నిలయం, కానీ 10 సంవత్సరాల టిఆర్ఎస్ హయాంలో ఉరిసిల్లగా మారిందన్నారు.

– సిరిసిల్ల, బతుకమ్మ

2 లో

# కుర్చీలో మేమే ఉండాలి




2 లో

నిజామాబాద్ జిల్లా రెడ్ క్రాస్ ఎన్నికలు రసవత్తరంగా మారాయి. ఎందుకంటే అందులో పాతకాపులే పదవులు కావాలని కొట్లాడుతుండడమే ప్రధాన కారణం. హెన్రీ డ్యూనాంట్ ఏర్పాటు చేసిన రక్తనిధి సేవా కేంద్రంలో కులాల కుంపులాట మొదలైంది. నిజామాబాద్ జిల్లా కేంద్రాన్ని పట్టిపీడిస్తున్న కొందరు తమ సామాజిక వర్గానికి చెందిన వారినే లీడర్లు కావాలని బరిలోకి దించడమే ఉదాహరణగా మారింది. అత్యవసర వైద్య సేవలలో రక్తమార్పిడికి కేంద్రమైన రెడ్ క్రాస్ లో కేవలం తమ కుల ఆధిపత్యాన్ని చాటడానికి కొందరు ముదర్లను ప్రోత్సహిస్తుండగా మరికొందరు ఔత్సాహికుల పేరిట బరిలో నిలిచారు. ప్రమాదం జరిగితే అత్యవసర సమయం, సర్జరీ సమయంలో (గోల్డెన్ హావర్)లో ఎవరిదైనా రక్తం ఎక్కించుకునే పరిస్థితి ఉన్నప్పటికీ కేవలం ఒక సామాజిక వర్గం వారే పదవులపై పెత్తనం చేసేందుకు ముందుకు రావడం చర్చనీయాంశంగా మారింది. రిటైర్డ్ అయిన, యంగ్ అయినా తమ కులానికి చెందిన వారినే లీడర్లు అవుతారని సభ్యత్వం నమోదు చేయని వారు బరిలో నిలుచున్న వైనం నిజామాబాద్ రెడ్ క్రాస్ ఎన్నికలను గుర్తు చేస్తున్నాయి.

– నిజామాబాద్, బతుకమ్మ

- రెడ్ క్రాస్‌లో సభ్యత్వం శూన్యం
- రక్తం నిల్వల కోసం చేసింది జీరో
- పదవుల కోసమే పాకులాల
- కులాల కుంపులాట

## నిజామాబాద్ ఆర్వోబిల నిర్మాణానికి
## రూ.14.77 కోట్ల నిధులు విడుదల

నిజామాబాద్ జిల్లా ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న రైల్వే క్రాసింగ్ ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం చూపే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నిజామాబాద్ జిల్లాలోని మూడు రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ వోబి)ల నిర్మాణంతో పాటు వాటికి అనుసంధానంగా నాలుగు వరుసల రహదారుల నిర్మాణానికి రూ.14.77 కోట్లకు పైగా నిధులు విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

– నిజామాబాద్, బతుకమ్మ మిగితా..2 లో



2 లో




2 లో

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘం అధ్యక్షురాలిగా దిల్షాదా రైహాన్

సెంట్రల్ యూనివర్సిటీ ( యూఓహేచ్ )విద్యార్థి సంఘం ఎన్నికలు--2026 ఫలితాలను యూనివర్సిటీ ప్రకటించింది. అధ్యక్ష పదవికి (ఎఐఎస్ఏ, ఎస్ఏ, డిఎస్ యూ, ఎస్ ఎఫ్ఐ, టిఎస్ఎఫ్ )కూటమి తరపున పోటీ చేసిన దిల్షాదా రైహాన్ 221 ఓట్లతో విజయం సాధించారు.

– హైదరాబాద్, బతుకమ్మ

# ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో రైతులకు మరింత ప్రయోజనం







### లక్కంపల్లి సెజ్‌ను

### ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి

నందిపేట్, బతుకమ్మ: నిజామాబాద్ జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటైతే స్థానిక రైతాంగానికి మరింత ప్రయోజనాలు చేకూరుతాయని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి,కలెక్టర్ భవేష్ మిశ్రా,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్,ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా,అదనపు కలెక్టర్ రాజాగౌడ్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి బుధవారం ఆయిల్ పామ్ ఇండస్ట్రీ నెలకొల్పేందుకు నందిపేట మండలం లక్కంపల్లి సెజ్ కు ఆనుకుని ఉన్న స్థలాలను ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. సెజ్ ప్రాంతంలో ఫ్యాక్టరీ కోసం గుర్తించిన స్థలం అనుకూలతపై అధికారులతో చర్చించారు. భవిష్యత్తులో ఇదే ప్రాంతంలో రిఫైనరీ ఏర్పాటుకు సైతం స్థలం అందుబాటులో ఉండడం,పొరుగున ఉన్న నిర్మల్ జిల్లాకు 50 కిలోమీటర్ల లోపే చేరువగా ఉండడం,రెండు జిల్లాలలో ఇప్పటికే 17వేల ఎకరాల పైచిలుకు విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగులో ఉండడం,మరో ఐదు వేల ఎకరాల వరకు సాగు విస్తీర్ణం పెరిగే అవకాశాలు ఉండడం వంటి అంశాలు స్థానికంగా ఫ్యాక్టరీ ఏర్పాటుకు అనుకూలంగా నిలుస్తాయని అధికారులు అభిప్రాయపడ్డారు. సమగ్ర వివరాలతో నివేదిక సమర్పించాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. స్థల నిరారణ జరిగిన వెంటనే ఆయిల్ పామ్ ఫాక్టరీ నిర్మాణం కోసం శంకుస్థాపన చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంసిద్ధత తెలిపారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు కూడా ఆయిల్ పామ్ సాగుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా 75 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు జరగాల్సి ఉండగా,ప్రస్తుతం కేవలం పది శాతం విస్తీర్ణంలోపే ఈ పంట సాగు చేస్తున్నారని అన్నారు. దీనివల్ల ఇతర దేశాల నుండి వంట నూనె నిల్వలను పెద్ద ఎత్తున దిగుమతి చేసుకోవాల్సి రావడం భారంగాపరిణమించిందని,స్థానికంగానే ఆయిల్ పామ్ పంటను అధిక విస్తీర్ణంలో సాగు చేస్తే,రైతులు అధిక లాభాలు ఆర్జించడంతో పాటు ప్రజలకు కూడా మేలు చేసిన వారవుతారని అన్నారు. జిల్లాలో ఆయిల్ పామ్ పరిశ్రమ ఏర్పాటుతో రైతులకు గణనీయమైన లాభాలు సమకూరడమే కాకుండా,ఆయిల్ పామ్ ఇండస్ట్రీ ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. లక్కంపల్లి సెజ్ ప్రాంతంలోని రైస్ బ్రాన్ ఆయిల్,సోయా పరిశ్రమలను కూడా నెలకొల్పేందుకు స్థలాలు అందుబాటులో ఉన్నందున వీటి ఏర్పాటుకు కూడా కృషి చేస్తామని అన్నారు. అంతేకాకుండా మధ్యప్రదేశ్ రాష్ట్రంలో సేంద్రియ విధానం ద్వారా చేపడుతున్న కూరగాయల సాగు పద్ధతులను అధ్యయనం చేసి,ఇక్కడ కూడా అదే తరహాలో కూరగాయ పంటలు సాగు చేసేలా ప్రోత్సహిస్తామని అన్నారు. ఎల్ నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురియనందున రైతులు నీటి వనరులను ఎంతో జాగ్రత్తగా వినియోగించాలని,చుక్క నీరు కూడా వృధా కాకుండా చూసుకోవాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి హితవు పలికారు. నీటి లభ్యత అంతగా లేనందున యాసంగిలో వరి పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని కోరారు. స్థల పరిశీలన జరిపిన వారిలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్,నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# అర్హత గల రైతులందరికీ రుణమాఫీ విడుదల చేయాలి

### బినోల పీఏసీఎస్

### మహాజన సభ తీర్మాణం





నవీపేట్, బతుకమ్మ : రుణమాఫీ అర్హత గల రైతులందరికీ రుణమాఫీ విడుదల చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ బినోల ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం తీర్మాణం చేసింది. బుధవారం నవీపేట్ మండలం బినోల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రతమార్థ వార్షిక 65వ మహాజన సభ సమావేశం సంఘ అధ్యక్షులు మగ్గరి హన్మండ్లు అధ్యక్షతన మహాజనసభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ మహాజనసభ సమావేశంలో సంఘ కార్యదర్శి రమేష్ 2025-26 ఆర్థిక సంవత్సరం ఆడిట్ నివేదికను చదివి వినిపించారు. 1 ఏప్రిల్ 2026 నుంచి 25 సెప్టెంబర్ 2026 వరకు సంఘం నిర్వహించినటువంటి ఆర్థిక లావాదేవీలు జమలు, చెల్లింపులు, లాభనష్టాల ఖాతా, వ్యాపార ఖాతాలను చదివి వినిపించారు. తదనంతరం రాబోయే సీజన్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ విషయం, అలాగే సంఘంలో నిరంతరం సకాలంలో రుణాలు చెల్లిస్తున్నటువంటి రైతులకు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా కల్పించినటువంటి వ్యక్తిగత ప్రమాద భీమా నష్ట పరిహారం రుణం మినహాయింపులకు సరిపోతున్నందున రైతును కోల్పోయిన కుటుంబానికి ఆర్థికంగా వెన్నుదన్నుగా ఉండాలని ఉద్దేశంతో సంఘం తరఫున మరొక మూడు లక్షల రూపాయలకు వ్యక్తిగత ప్రమాద బీమా నష్టపరిహారాన్ని సంఘం ద్వారా కల్పిస్తూ తీర్మానించడం జరిగిందన్నారు. ఏదైతే తెలంగాణ ప్రభుత్వం సహకార సంఘాలను నామినేటెడ్ చేయాలని చూస్తున్నాదో అది విరమించుకోవాలని బైలా ప్రకారం ఎలక్షన్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు మగ్గరి హన్మండ్లు, ఉపాధ్యక్షులు ఖాజా అసముద్దీన్, పాలక వర్గ సభ్యులు విజయ్ కుమార్, అంజా గౌడ్, ప్రదీప్ రావు, బాలచందర్ గౌడ్, సంఘ కార్యదర్శి రమేష్, సిబ్బంది, సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్ కు మాపై ఫిర్యాదు చేస్తావా?

### ధర్మపురి హిల్స్ లో రౌడిల అరాచకం

### ఫిర్యాదుదారు ఇంటి వద్ద బీభత్సం



నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : నిజామాబాద్ నగరంలోని ధర్మపురి హిల్స్ లో రౌడిమూకలు రెచ్చిపోయాయి. ఈ నెల 28న పోలీసు ప్రజావాణిలో తమపై ఫిర్యాదు చేశారని కోపంతో రౌడిలు రెచ్చిపోయారు. మంగళవారం రాత్రి ధర్మపురి హిల్స్ లో ఫిర్యాదుదారుడి ఇంటిపై దాడి చేశారు. అంతటితో ఆగకుండా ఇంటి ముందు నిలిపి ఉంచిన కారుపై రాళ్లువేసి ధ్వంసం చేశారు. నగరంలోని ధర్మపురి హిల్స్ కు చెందిన నోమాన్ మొబైల్ షాప్ నిర్వాహకుడిని కొందరు బెదిరించారు. తమకు కొత్త ఫోన్ ఇవ్వాలని బెదిరింపులకు పాల్పడ్డారు. దానితో బాధితులు పోలీస ప్రజావాణోలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్థానిక 6వ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. మంగళవారం రాత్రి తమపై ఫిర్యాదు చేయడానికి జీర్ణించుకోలేని రౌడి మూక నోమాన్ ఇంటిపై దాడి చేసి బీభత్సం చేసింది. ఇంటి ముందు ఉన్న కారును సిమెంట్ ఇటుకలతో ధ్వంసం చేశారు. రౌడిషీటర్,. అతని కుటుంబ సభ్యులు దాడిలో పాల్గొన్నట్లు బాధితులు ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

# పిఏసిఎస్ భవననిర్మాణానికి రాజకీయ గ్రహణం

### భవన నిర్మాణానికి స్థానిక లీడర్ల అడ్డు

### సహకార సంఘాల చైర్మన్ కంది శివరాములు



కామారెడ్డి , బతుకమ్మ: కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం లో ఆర్గోండప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవన నిర్మాణానికి రాజకీయ గ్రహణం పట్టింది. పిఏసిఎస్భవన నిర్మాణ పనులకు స్థానిక నాయకులు అడ్డుపడుతున్నారని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్కంది శివరాములు ఆరోపించారు. బుధవారం ఆయన పాలకవర్గ డైరెక్టర్ లు, రైతులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..సహకార సంఘం భవన నిర్మాణానికి పాలకవర్గ సభ్యులు , రైతుల ఆమోదంతో 50 లక్షల రూపాయలతో టెండర్లు పిలిచామని తెలిపారు.అయితే టెండర్ లో నలుగురు పాల్గొనగా కామారెడ్డికి చెందిన పురుషోత్తం అనే వ్యక్తిటెండర్ దక్కించుకున్నారని తెలిపారు. టెండర్ అయిన తర్వాత తాము పనులు చేపడతామనిస్థానిక ఎమ్మెల్యే పిఏలు అనుచరుల బెదిరింపుల తో పనులు నిలిచిపోయాయని ఈ విషయంపలుమార్లు ఎమ్మెల్యేను పలుమార్లు డైరెక్టర్లతో కలిసి విన్నవించిన ప్రయోజనం లేదనిఆయన వాపోయారు. స్థానిక పార్టీ నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డియువ నాయకుడు సల్మాన్ టెండర్ వేసిన తర్వాత తామే భవన నిర్మాణం చేపడతామని తమనుఇబ్బందులకు గురి చేస్తున్నారని శివరాములు ఆరోపించారు.

# స్పాట్ అడ్మిషన్ విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలి

### పీడీఎస్ యూ ఆధ్వర్యంలో

### అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ఎదుట విద్యార్థుల ధర్నా

డిచ్ పల్లి, బతుకమ్మ : తెలంగాణ యూనివర్సిటీలో స్పాట్ అడ్మిషన్ ద్వారా ప్రవేశం పొందిన విద్యార్థులందరికీ హాస్టల్ వసతి కల్పించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం తెలంగాణ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం యూనివర్సిటీ వీసీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్ యూ యూనివర్సిటీ నాయకులు అనిల్ కుమార్, సంజయ్ లు మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీలో స్పాట్ అడ్మిషన్ ద్వారా వివిధ జిల్లాల నుంచి అనేక మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారని తెలిపారు. అయితే స్పాట్ అడ్మిషన్ విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించలేమని యూనివర్సిటీ అధికారులు చెప్పడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులకు ప్రైవేట్ వసతి గృహాల్లో ఉండటం ఆర్థికంగా భారంగా మారుతోందని, అంతేకాకుండా యూనివర్సిటీకి రాకపోకలకు రవాణా సదుపాయాలు కూడా సరిగా లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యను అభ్యసించేందుకు వచ్చిన విద్యార్థులకు కనీస వసతి సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత యూనివర్సిటీ యాజమాన్యంపై ఉందన్నారు. స్పాట్ అడ్మిషన్ ద్వారా ప్రవేశం పొందిన ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే యూనివర్సిటీలో నెలకొన్న హాస్టల్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, అదేవిధంగా స్పాట్ అడ్మిషన్ ద్వారా ప్రవేశం పొందిన విద్యార్థులకు మాస్టర్ అడ్మిషన్ ప్రక్రియలో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తే యూనివర్సిటీ విద్యార్థులందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ యూనివర్సిటీ నాయకులు నితిన్, నసిర్, జిల్లా నాయకులు సృజన్, మున్నా తదితరులు పాల్గొన్నారు.



# జీవో 6ను వెంటనే అమలు చేయాలి

### అమలు కోసం

### స్పెషల్ స్క్వాడ్‌ను నియమించాలి.

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన కనీస వేతనాలు జీవో 6ను అమలు చేయాలని, జీవో నం.6 అమలుకై స్పెషల్ స్క్వాడ్ ను నియమించాలనీ డిమాండ్ చేస్తూ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, డీఆర్ఓ గీతకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టియుసిఐ జాతీయ ఉపాధ్యక్షులు వనమాల కృష్ణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేందర్, సుధాకర్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో మూడు కేటగిరీలుగా కనీస వేతనాలను ప్రకటించారన్నారు. ఆ వెలుగులో రాష్ట్ర ప్రభుత్వం జూన్ 1న గెజిట్ విడుదల చేసిందన్నారు. ఈ జీవో ప్రకారం 14 వేల నుండి 20 వేల వరకు కనీస వేతనాలు ఉండాలన్నారు. ఈ జీవో ద్వారా కోటి మంది కార్మికులు లబ్ధి పొందుతున్నారని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. కానీ ఆచరణలో ఇది అమలు కావడం లేదని ఆరోపించారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ హాస్టల్స్, మిషన్ భగీరథ, గ్రామపంచాయతీ, మున్సిపల్, ఆశ, అంగన్వాడిల్లో ఇప్పటికీ ఈ జీవో అమలు కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరికి 6500 నుండి 12 వేల వరకు మాత్రమే వేతనాలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా వివిధ ప్రైవేటు, కార్పొరేట్ పరిశ్రమలు సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికులకు కూడా ఈ జీవో అమలు కావడం లేదన్నారు. వాస్తవానికి పెరుగుతున్న ధరలకు ఇస్తున్న వేతనాలకు పొంతనలేదని, జీవో 6 ప్రకారం ప్రభుత్వం ప్రకటించిన వేతనాలు కూడా సరిపోవని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఈ జీవో ప్రకారం వేతనాలు అమలు చేయాలని, ఈ జీవో అమలు కోసం ప్రత్యేక స్క్వాడ్ ను నియమించాలని డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు డి.రాజేశ్వర్, సహాయ కార్యదర్శిలు బి.మల్లేష్, డి.కిషన్ కోశాధికారి సాయరెడ్డి జిల్లా నాయకులు మురళి, రాజేశ్వర్, రవి, లింగం, తారాచంద్, సుమలత, రాధా, సుమ, పద్మ, లింగం, గంగాధర్, రాజన్న, ప్రభాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా ఈర్ల రాజ్ గణేష్



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా ఈర్ల రాజ్ గణేష్ నియామకం అయ్యారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి ఆదేశాల మేరకు యువ మోర్చా ఇందూర్ జిల్లా అధ్యక్షులు రత్నంగారి వంశీగౌడ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఈర్ల రాజ్ గణేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో బీజేవైఎం ఇందూర్ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించిన ఎంపీ ధర్మపురి అరవింద్ కి, ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్ రెడ్డి , పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి కి, రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డికి, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారికి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వంశీ గౌడ్కి, "ప్రత్యేక ధన్యవాదాలు" తెలిపారు.

### బీజేవైఎం జిల్లా నూతన కార్యవర్గం

ఉపాధ్యక్షులు విపుల్ రావు, దండు శ్రీకాంత్, రాజ్ గణేష్, సాయికుమార్ (నిజామాబాద్ అర్బన్), దినేష్ (బాల్కొండ),గౌతమ్ గౌడ్ (బోధన్), ప్రశాంత్(ఆర్మూర్), ప్రధాన కార్యదర్శిగా పోల్లు మల్లిఖార్జున్ రెడ్డి, రాకేష్ అజిగిరి(నిజామాబాద్ అర్బన్), కార్యదర్శిగా దీకొండ రవీందర్(బాల్కొండ), బండారి రాజేశ్వర్(బోధన్), బి.అనిల్ యాదవ్(బాన్సువాడ), బొబ్బిలి మహేష్ (నిజామాబాద్ అర్బన్), తూంపల్లి రాజు (నిజామాబాద్ రూరల్), బాద్మణ శివ(ఆర్మూర్), కోశాధికారిగా కల్యాద రాజశేఖర్ (ఆర్మూర్), కో ట్రెజరర్ బోయిడి సతీష్(బాన్సువాడ), కార్యాలయ సెక్రటరిగా మేదరి శేఖర్ (నిజామాబాద్ అర్బన్), మీడియా కన్వీనర్ గా శ్రీనాథ్ (ఆర్మూర్), సోషల్ మీడియా కోకన్వీనర్ గా అఖీరానందన్ (బాల్కొండ), ఐటీ కన్వీనర్ గా సాయివర్ధన్ (నిజామాబాద్ అర్బన్), ఐటీ కోకన్వీనర్ గా పోల వంశీ(నిజామాబాద్ రూరల్), టూట్ మానిటరింగ్ కన్వీనర్ ఒంటరి విష్ణువర్ధన్ (నిజామాబాద్ రూరల్), స్పోక్ ప ర్సన్ నిఖిల్ బోచ్చుర్ (ఆర్మూర్), సృజన్(బోధన్), ఎగ్జిక్యూటీవవ్ మెంబర్ గా మీసాల రాఘవేంద్రా, భానుగౌడ్(బోధన్),గంటా సాయికుమార్ (నిజామాబాద్ అర్బన్ )లు నియమితులయ్యారు.

# స్వచ్ఛతా హీ సేవాలో రోడ్లు ఊడ్చిన మేయర్



ఇందూర్, బతుకమ్మ : స్వచ్ఛతా హి సేవ 2026 కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణ పరిసర ప్రాంతాల్లో నగర మేయర్ ఉమారాణి అధికారులు, సిబ్బందితో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. సఫాయి కర్మచారిలు, వ్యర్థాలను పికర్స్ కోసం కిట్లు? ఆయుష్మాన్ భారత్ కార్డులు పంపిణీ చేశారు. పరిశుభ్రత, పారిశు ధ్యం, ఆరోగ్యంపై అవగాహన, ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిశుభ్రత, పారిశుధ్యం గురించి అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛత అనే అంశంపై డ్రాయింగ్ పోటీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేయర్, డిప్యూటీ కమిషనర్,శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ జవాన్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




# కేజీబీవీ పాఠశాలకు రూ.20 లక్షలతో నూతన సీసీ రోడ్డు

### ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక చొరవతో నిధుల మంజూరు

### సీసీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే

ఎల్లారెడ్డి, బతుకమ్మ : ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా విద్యా సంస్థలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే మధన్ మోహన్ తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాలకు రూ.20 లక్షల నిధులు మంజూరు చేయగా చందాపూర్ ఆర్ అండ్ బి రోడ్డు నుంచి కేజీబీవీ పాఠశాల వరకు నిర్మించిన నూతన సీసీ రోడ్డును ఎమ్మెల్యే మదన్ మోహన్ బుధవారం ప్రారంభించారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి రాకపోకల్లో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఈ సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. నూతన రహదారి అందుబాటులోకి రావడంతో వర్షాకాలంలో బురద, రాకపోకల సమస్యలు తగ్గి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణం కలగనుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు చేరుకున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ కి కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులు?ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే మాట్లాడి పాఠశాలలోని వసతులు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం తన వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని ఎమ్మెల్యే మదన్ మోహన్ తెలిపారు. నియోజకవర్గంలోని పాఠశాలలు, విద్యా సంస్థల్లో అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.






# దివ్యాంగులకు అండగా నిలుస్తున్న భవిత కేంద్రాలు...

### – నిరుపేదలకు సొంతింటి కళ నెరవేర్చడమే నా లక్ష్యం...

### – ఎమెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి...

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : తెలంగాణలో ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగ విద్యార్థుల విద్య, పునం వాసం కోసం ప్రభుత్వం భవిత కేంద్రాలను నిర్వహిస్తోందని, ఈ కేంద్రాల ద్వారా పిల్లలకు థెరపీ, ప్రత్యేక విద్య, వారిలో మానసిక స్థైర్యం నింపేందుకు తగిన వసతులు కల్పిస్తున్నారని బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీని వాస్ రెడ్డి సూచించారు. బుధవారం రుద్రూర్ మం డల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో రూ.10 లక్షల 79 వేలతో నూతనంగా నిర్మించిన భవిత సెంటర్ ను బాన్సువాడ ని యోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. భవిత సెంటర్ లో దివ్యాంగులకు చదువుతో పాటు అన్ని రకాలుగా శిక్షణ ఇస్తారని, విద్య అనేది అందరి హక్కు అని అన్నారు. భవిత సెంటర్ ను దివ్యాంగులు సద్వినియోగం చేసుకో వాలని పేర్కొన్నారు. ఎవరైనా దివ్యాంగులకు కాళు , చేతుల వంటి సహాయ పరికరాలు అవసరం ఉంటే మా దృష్టికి తీసుకువస్తే వారికి ఉచితంగా అందిస్తామని అన్నారు. అదేవిధంగా రుద్రూర్ గ్రామంలో నిరుపేదలకు 150 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించామని, సర్పంచ్ కోరిక మేరకు మరో 100 ఇల్లు మంజూరు చేస్తామని సభాముఖంగా హామీ ఇచ్చారు. బాన్సువాడ నియోజకవర్గంలో కుల మతాలకు, పార్టీలకు అతీతంగా ప్రతి నిరు పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందిస్తామని తెలిపారు. నిరుపేదల సొంతింటి కళ నెరవేర్చడమే నా లక్ష్యమని ఎమ్మెల్యే పోచారం వివరించారు. డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారుల జాబితాలో కుల సంఘాల పెద్దలే నిర్ణితలన్నారు. నా1, నా2, నా3 లిస్టులలో కొందరి అనర్హుల పేర్లు రావడంతో అవకతవకలు జరిగాయని అన్నారు. దింతో అస లైన నిరుపేదల పేర్లు రాకపోవడంతో తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారన్నారు. కావున అధికా రులు నిర్లక్ష్యం వహించకుండా సమన్వయంతో పనిచేసి రీసర్వే నిర్వహించి అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందించాలని సూచించారు. అనంతరం లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్, ఉప సర్పంచ్ నిస్సార్, తహసీల్దార్ తారాబాయి, ఇంచార్జ్ ఎంపీడిఓ హరిప్రసాద్, ఎంఈఓ రామ్ సింగ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, మాజీ విండో చైర్మన్ పత్తి రాము, తోట సంగయ్య, పత్తి లక్ష్మణ్, బద్దం సంజీవరెడ్డి, రాణంపల్లి సర్పంచ్ కొండలవాడి శంకర్, చిక్కడపల్లి సర్పంచ్ మచ్కూరి రమేష్, తోట్ల గంగారం, పార్వతి ప్రవీణ్, అక్కపల్లి నాగేందర్, వార్డు మెంబర్లు ఆమంద్ వెంకటేష్, ఇమ్రాన్, తాటి పాముల హరీష్, పూజిత, భవిత సెంటర్ హెడ్మాస్టర్ మోహన్, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






# ఆర్థిక సాయం అందజేసిన హెల్పింగ్ హ్యాండ్ సభ్యులు..

మర్ పల్లి,బతుకమ్మ :గల్ఫ్ దేశంలో గుండెపోటుతో మృతి చెందిన కోనాపూర్ గ్రామానికి చెందిన పొన్నం హరీష్ గౌడ్ కుటుంబానికి హెల్పింగ్ హ్యాండ్ కోనాపూర్ ఆధ్వర్యంలో రూ.55,150 ఆర్థిక సహాయాన్ని బుధవారం రోజున అందజేశారు.హరీష్ గౌడ్ మృతితో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో,కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సహాయాన్ని అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.హెల్పింగ్ హ్యాండ్ సభ్యులు సేకరించిన రూ.55,150 మొత్తాన్ని హరీష్ గౌడ్ భార్య, కుమారుడికి అందజేశారు. కుటుంబానికి కష్టకాలంలో ఆర్థిక సహాయం అందించి అండగా నిలవడం ద్వారా హెల్పింగ్ హ్యాండ్ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారని స్థానికులు అభినందించారు.హెల్పింగ్ హ్యాండ్ కోనాపూర్ సంస్థను ఏర్పాటు చేసినప్పటి నుంచి గత ఆరు సంవత్సరాలుగా ఆపదలో ఉన్న కుటుంబాలకు తమ వంతు సహాయాన్ని అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఇప్పటివరకు మొత్తం 7 కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించినట్లు పేర్కొన్నారు.గ్రామంలో ఎవరైనా ఆపదలో ఉన్నప్పుడు వారికి అండగా నిలవాలనే లక్ష్యంతో సంస్థ పనిచేస్తోందని తెలిపారు.సమాజంలో ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంత సహాయం చేయడం ద్వారా కష్టాల్లో ఉన్న కుటుంబాలకు భరోసా కల్పించవచ్చని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలను గుర్తించి, వారికి అవసరమైన సహాయాన్ని అందించేందుకు హెల్పింగ్ హ్యాండ్ తరపున కృషి చేస్తామని తెలిపారు.ఈ



కార్యక్రమంలో అంజయ్య,సంజీవ్, లక్ష్మీనారాయణ,రమేష్, గంగాధర్, రాజు, రాజేష్, ఎల్లయ్య, నాగేశం, రాజ గంగారం తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన హమాలీ రేట్లపై
# తహసిల్దార్‌కు వినతి...



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రుద్రూర్ కమిటీ విస్తృతస్థాయి సమావేశంలో పెరుగుతున్న ధరలకనుగుణంగా హమాలీ రేట్లు పెంచుతూ బుధవారం సీఐటీయూ జిల్లా నాయకుడు నన్నేసాబ్ ఆధ్వర్యంలో హమాలీ యూనియన్ నాయకులు నిర్ణయం చేశారు. పెంచిన ధరల నోటీసును బుధవారం రుద్రూర్ తహసీల్దార్ కు అందజేశారు. రుద్రూర్ మండలంలో ఉన్న వడ్ల వ్యాపారస్తులకు, సిమెంటు, ఎరువుల దుకాణ యజమానులకు పెంచిన ధరల నోటీసులను అందజేశారు. వ్యాపారస్తులు, రైతులు, ప్రజలు, సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు గంగాధర్, లక్ష్మణ్, మాహెబూబ్, భీమయ్య, శివ, ప్రసాద్, సాయిలు, శంకర్, రాజు, సాయందర్ తదితరులు పాల్గొన్నారు.

# షీలా రెడ్డి దాతృత్వం



మోర్తాడ్, బతుకమ్మ: మాజీ పార్లమెంట్ సభ్యులు న్యాయవాది మహామనిషి పండిత్ ఎం నారాయణరెడ్డి కుమార్తె షీలా రెడ్డి దాతృత్వం మరువలేదని పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పెద్ది సంతోష్ కుమార్ అన్నారు. మోర్తాడ్ మండలంలోని సుంకేట్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలకు రూ.15 లక్షలు తో గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్, డైనింగ్ హాల్ ఆధునికరించడం జరిగిందని తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా సబ్జెక్టు వైస్ ఎక్సెన్స్ అవార్డు 2026- 27 ఎస్ఎస్సి లో రత్తమ్మ బహుమతికి రూ. 15000, విద్య బహుమతి రూ.10000, తృతీయ బహుమతి రూ.5000 అందించడం జరిగిందని ప్రధానోపాధ్యాయుల పేర్కొన్నారు. అనంతరం షీలా రెడ్డి ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులుగా పుట్టశ్రీనివాస్ గౌడ్



నవీపేట్, బతుకమ్మ : భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా పుట్ట శ్రీనివాస్ గౌడ్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలానికి చెందిన పుట్ట శ్రీనివాస్ గౌడ్ బీజేపీలో సీనియర్ నాయకులుగా ఉన్నారు. గతంలో వివిధ పదవులు నిర్వహించిన శ్రీనివాస్ గౌడ్ కు ఓబీసీ మోర్చాలో ఉపాధ్యక్షుడిగా నియమించడం పట్ల ఆయన పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారికి, ఎంపీ అర్వింద్ ధర్మపురికి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు వేణుగో పాల్ కు, బోధన్ నియోజకవర్గ నాయకులు వడ్డి మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాష్ లకు ధన్యవాదాలు తెలిపారు.

# వీబీ రామ్ జి రిసోర్స్ పథకం పై అవగాహన సదస్సు




నందిపేట్ బతుకమ్మ.నందిపేట్ మండల కేంద్రం లోని మాయపూర్ గ్రామం లో విజి రామ్ జి రిసోర్స్ మ్యాప్ వేసి వనరులను గుర్తించి సర్పంచ్ జీవన్ ఆధ్వర్యంలో వనరుల వలన కలిగే ప్రయోజనాలను వివరించారు గ్రామం లో ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు చేసుకోవాలి అలాగే ఈ పథకం ధ్వారా కూలి పని దినాలు కూడా 100నుంచి 125రోజులకు పెంచడం జరిగినట్లు ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విష్ణువర్ధన్. సెక్రటరీ వెంకటేష్ వార్డ్ సభ్యుడు మల్లేష్, మేటి లింగం, ఫీల్డ్ అసిస్టెంట్ అశోక్, మరియు గ్రామ ప్రజలు పాల్గొనడశీ జరిగింది.

# ఏలిలినో ప్రభావాన్ని అధిగామించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు ఎన్నుకోవాలి

## అన్ని గ్రామాల్లో వీజీపీపీ గ్రామసభ లు నిర్వహించాలి
## ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్




భీమ్ గల్, బతుకమ్మ :ఏలిలినో ప్రభావం దృష్ట్యా ఏర్పడుతున్న వర్షభావ పరిస్థితుల నుండి బయటపడేందుకు గాను ముందస్తు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవడం ఎంతో అవసరమని ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్ అన్నారు.బుధవారం మండలంలోని చెంగల్ గ్రామంలో వికసిత్ గ్రామపంచాయతీ ప్లాన్ వీజీపీపీ తయారీ కొరకు మహిళలు,రైతులు, ప్రజలతో సమావేశం నిర్వహించి సోషల్ మ్యాపు రిసోర్స్ మ్యాప్ల ద్వారా 375 రకాల పనులు గుర్తించడానికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ రెండో తేదీన నిర్వహించే గ్రామ సభలో గ్రామంలో కావలసిన పనులు, అందులో కూలీలకు సంబంధించిన పనులు, గ్రామ మౌలిక సదుపాయాలకు సంబంధించిన పనులను గుర్తించి గ్రామసభలో ప్రజల సమక్షంలో ఆమోదం తెల్పులన్నరు.మండలంలోనిఅన్నీ గ్రామాలలో సర్పంచ్ ల ఆధ్వర్యంలో అక్టోబర్ 2 వ తేదీన వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక గ్రామ సభలను నిర్వహించాలన్నారు.ఎలీనినో ప్రభావం దృష్ట్యా నీటి సంరక్షణ కోసం ప్రశత్యామ్నాయ మార్గంలో భాగంగా రైతులు, ప్రజలు ఫారం పాండు, చిన్న నీటి కుంటలు, కమ్యూనిటీ సోక్ పిట్లు,ఇంటింటికి ఇంకుడు గుంత నిర్మించుకునే విధంగా ప్రోత్సహించాలని ఎంపీడీవో కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ పంచాయతీ సెక్రటరీ , ఫీల్డ్ అసిస్టెంట్, మహిళలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చెక్ బౌన్స్ కేసులో సయ్యద్ జావీద్‌కు ఆరు నెలల జైలుశిక్ష

నిజామాబాద్ లీగల్, బతుకమ్మ :బ్యాంక్ చెక్ బౌన్స్ కేసులో సయ్యద్ జావీద్ కు ఆరు నెలల సాధారణ జైలుశిక్ష విదిస్తూ ఆర్మూర్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ సరళ రాణి బుధవారం తీర్పు చెప్పారు.వివరాలు ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ కు చెందిన నందాల ప్రసాద్, సయ్యద్ జావీద్ లకు వ్యక్తిగత సంబంధాలు ఉన్నాయి. జావీద్ ఏ 1 ఆటో కన్సల్టెన్సీ వ్యాపారం చేస్తాడు.ఈ నేపథ్యంలో తన ఆర్థిక అవసరాల కోసం డబ్బులు అవసరం కావడంతో ఎనిమిది లక్షల రూపాయలు అప్పు కావాలని అడగడంతో వాటిని సర్దుబాటు చేసి ఇచ్చాడు. అందుకుగాను ముందస్తుగా జావీద్ పోస్ట్ పెయిడ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పెర్కిట్ బ్రాంచ్ చెక్ ను వడ్డీతో కలిపి 9 లక్షల 90 వేలు చెల్లుబాటు అయ్యేవిదంగా ప్రసాద్ కు ఇచ్చాడు.ప్రసాద్ తన బ్యాంక్ ఖాతా గల ఆర్మూర్ ఆక్సిస్ బ్యాంక్ బ్రాంచ్ చెక్ ను 2021 మే 18 వ తేదీన బ్యాంక్ అధికారులకు అందజేసి చెక్ లో పేర్కొన్న డబ్బులు తన ఖాతాలో జమ అయ్యేట్లు చేయమని చెక్ అందజేశారు.కాని జావీద్ బ్యాంక్ ఖాతాలో అందుకు సరిపడిన డబ్బులు లేవని తెలుపుతూ మెమోను జారీ చేశారు.ప్రసాద్ ఆర్మూర్ కోర్టులో పిర్యాదు చేశారు. ప్రసాద్ సాక్ష్యం, బ్యాంక్ అధికారుల అందజేసిన మెమో, ఇతర సాక్ష్యాలు అధ్యయనం చేసిన కోర్టు చెల్లని చెక్ ఇచ్చినందుకుగాను జావీద్ కు ఆరు నెలల జైలుశిక్ష విదిస్తూ జడ్జి సరళ రాణి తీర్పు చెప్పారు. ప్రసాద్ కు నష్ట పరిహారంగా 9 లక్షల 90 వేలు చెల్లించాలని జడ్జి తమ తీర్పులో పేర్కొన్నారు.

# బీజేపి పార్టీలో జిల్లా పదవులు వచ్చిన వారికి ఘన సన్మానం...



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : బీజేపి పార్టీలో జిల్లా పదవులు వచ్చినటువంటి ఇందూర్ జిల్లా ఓబీసి మోర్చా ఉపాధ్యక్షులు మార్కెలి ప్రకాష్ పటేల్, జిల్లా ఎస్సీ మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ బేగరి వినోద్ కుమార్, బీజేవైఎం జిల్లా సెక్రటరీ బోజిగొండ అనిల్ లను బుధవారం రుద్రూర్ మండల బీజేపీ పార్టీ కార్యాలయంలో శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండూరు ప్రశాంత్ గౌడ్, మండల సీనియర్ నాయకులు వెంకటేశ్వర గుప్తా, మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ, ఉపాధ్యక్షులు రేపల్లి సాయి ప్రసాద్, ఎంవి కృష్ణం రాజు, ప్రధాన కార్యదర్శిలు ఏముల గజేందర్, వడ్ల సాయినాథ్, మండల కమిటీ సభ్యులు బేకరీ సాయికుమార్, గౌరజి నవీన్ కుమార్, దత్తు, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా కేంద్రంలో వృద్ధురాలి హత్య

కామారెడ్డి , బతుకమ్మ : కామారెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో వృద్ధురాలు హత్యకు గురైంది. ఈ సంఘటనపై అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. బుధవారం సాయంత్రం ఈ ఘటన జరిగినట్లు కామారెడ్డి పట్టణ పోలీసులు గుర్తించారు. స్థానికంగా నివాసం ఉండే కొటారిగల్లిలోని ఓ వృద్ధురాలిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి బంగారు ఆభరణాలు అపహరించారు. సాయంత్రం ఈ విషయాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ హెచ్ వో నరహరి తెలిపారు.

# ప్రభుత్వ కార్యాలయాలు పేదవాడికి

# నమ్మకం విశ్వాసాన్ని కలిగించాలి

## కరీంనగర్ లో నూతన కలెక్టరేట్ కార్యాలయాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి










కరీంనగర్, బతుకమ్మ : ప్రభుత్వ కార్యాలయాలు, అందులో పని చేసే అధికారులు పనుల కోసం వచ్చే పేదవారికి నమ్మకం, విశ్వాసాన్ని కలిగించేలా ఉండాలని ముఖ్యమంత్రి అన్నారు. సమస్యలతో బాధతో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే నిరుపేదలను కుటుంబ సభ్యులుగా భావించి సేవలందించాలని ఉద్యోగులను కోరారు.కరీంనగర్‌లో నూతనంగా నిర్మించిన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంను ముఖ్యమంత్రి ప్రారంభించారు. సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన ముఖ్యమంత్రి కలెక్టరేట్ కార్యాలయ భవనాన్ని పరిశీలించారు. అనంతరం జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వంలో పూర్తికాలపు ఉద్యోగులు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందితో కలిపి పనిచేస్తున్న 10.5 లక్షల మంది ఉద్యోగులే తెలంగాణలోని 4 కోట్ల మంది ప్రజలకు సేవలందిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేవలం 3 శాతం మంది ఉద్యోగులు 95 శాతం ప్రజలకు సేవలు అందించడం ఎంతో శ్రమ, నిబద్ధతతో కూడుకున్న పని అని, ఉద్యోగులంతా అంకితభావంతో పనిచేసినప్పుడే పేదలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు సమర్థవంతంగా అందుతాయని చెప్పారు.

సంక్షేమ పథకాలు పేదలకు చేరడంలో ప్రభుత్వ ఉద్యోగులే కీలక ప్రతినిధులని,వారికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు. ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి సహా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చినా, చెడ్డ పేరు వచ్చినా దాని వెనుక ఉద్యోగుల పనితీరు ఆధారపడి ఉంటుందని అన్నారు. ప్రజలకు ప్రభుత్వ నిర్ణయాలు, శాసనాలు, అనుమతులు,?సంక్షేమ పథకాల ఫలితాలు చేరవేయడంలో ఉద్యోగుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతున్నామని సీఎం తెలిపారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నెలా మొదటి తేదీన వేతనాలు చెల్లిస్తున్నామని, ప్రమోషన్లు, బదిలీలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పీఆర్సీ, ఇతర ప్రయోజనాలు,ఆరోగ్య భద్రతకు సంబంధించిన అంశాలను వీలైనంత వరకు పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతున్నామని చెప్పారు. మొత్తం సమస్యలు పరిష్కారం అయ్యాయని చెప్పడం లేదని,?ఇంకా సమస్యలున్నాయని చెబుతూ ప్రజలకు సేవలు అందించుకుంటూనే మన సమస్యలను పరిష్కరించుకుందామని చెప్పారు.కరీంనగర్ జిల్లాలో రూ.944 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించామని మరికొన్ని పనులకు శంకుస్థాపనలు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూ.840 కోట్ల నిధులు సాధించామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకరిస్తే ముఖ్యమంత్రిగా అభినందించడంలో ఎలాంటి శషబిషలు లేవన్నారు.

ఎన్నికల సమయంలోనే రాజకీయాలని, మిగిలిన సమయంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పరస్పర సహకారంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. వందల కోట్ల రూపాయలతో ప్రాజెక్టులు నిర్మించినా కేంద్ర ప్రభుత్వ అనుమతులు లేకపోతే వాటి ప్రయోజనం ప్రజలకు అందదని పేర్కొన్నారు. అభివృద్ధి కోసం కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తుందని చెప్పారు. కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు వెళ్లే మార్గంలో కంటోన్మెంట్ ప్రాంతం అతిపెద్ద ప్రతిబంధకంగా మారిందని సీఎం వివరించారు. గతంలో పలువురు నాయకులు ప్రయత్నించినా పరిష్కారం కాని ఈ సమస్యపై తాను అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ని కలిసి వివరించానని గుర్తుచేస్తూ ఆరు నెలల్లోనే కంటోన్మెంట్ పరిధిలో దాదాపు 170 ఎకరాల భూమిని రాష్ట్రానికి అందించారని తెలిపారు. కంటోన్మెంట్ ప్రాంతంలో దాదాపు రూ.5 వేల కోట్లతో చేపట్టనున్న ఎలివేటెడ్ కారిడార్‌ను ఏడాదిలోపు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. బేగంపేట విమానాశ్రయం రన్‌వే కిందినుంచి రహదారి నిర్మించేందుకు కూడా అనుమతులు సాధించామని తెలిపారు. అభివృద్ధి పనుల విషయంలో రాజకీయ సిద్ధాంతాలు వేరైనా పరస్పర సహకారంతో ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లాకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు?ఇతర అంశాలపై మరోసారి జిల్లాకు వచ్చి సమగ్రంగా సమీక్ష నిర్వహిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు.



## విపుల్ గౌడ్ ను సన్మానించిన జాతీయ యూత్ కాంగ్రెస్ ఇంచార్జి మనీష్ శర్మ

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంత్రో కి గూంజ్ కార్యక్రమాన్ని నిజామాబాద్ లోని విద్యార్థులకు లైవ్ స్ట్రీమ్ కార్యక్రమం రెండు సార్లు విజయవంతం చేసినందుకు, జిల్లా యూత్ కాంగ్రెస్ యాక్టివ్ గా ఉన్నందున ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ ఇంచార్జి మనీష్ శర్మ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్ గారిని అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఇంచార్జి ఖలీద్, రాష్ట్ర కో ఇంచార్జి రోష్ని జైశ్వాల్, రాష్ట్ర అధ్యక్షులు శివచరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూపతి రెడ్డి . . . ఎవరి చెవుల్లో పువ్వు పెడుతున్నావు

### నిన్న విడుదలైన నిధులు కేంద్ర ప్రభుత్వ నిధులే

### నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి



నిజామాబాద్, బతుకమ్మ: రాష్ట్రం ద్వారా బిల్లులు విడుదల చేసి??కేంద్ర ప్రభుత్వానికి బిల్లులు రైజ్ చేసిన 48 నుంచి 72 గంటల్లో కేంద్రం నుంచి నిధులు విడుదల అవుతాయి .నిన్న విడుదలైన రూ.14.77 కోట్లలో రూ.13.65 కోట్లు కేంద్ర ప్రభుత్వ నిధులే అని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఎవరి చెవిలో పువ్వులు పెడుతున్నావ్ అని నిజామాబాద్ ఎంపి అర్వింద్ ధర్మపురి విమర్శించారు. ఈ మేరకు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి రైల్వే ఓవర్ బ్రిడ్జిలకు నిధులపై విడుధల చేసిన ప్రకటనను ఎంపి అర్వింద్ ఖండించారు. ఈ మేరకు ఓ ప్రకటనలో తాను నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఆర్ ఓబి బిల్లుల విడుదల కోసం రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలను పలుమార్లు నేను కోరాను అని గుర్తు చేశారు.మాధవ్ నగర్ ఆర్‌ఓబి విషయంలో రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న అదనపు నిధులకు పరిపాలనా అనుమతులు ఎవరు ఇప్పించాలి ? భూపతిరెడ్డి ఇప్పిస్తావా?లేదా?అనుమతులు రాకపోతే ఆర్ ఓబి, రెండో వైపు కాంట్రాక్టర్ పనులు కొనసాగించే పరిస్థితి లేదు అన్నారు. ప్రజలకు అవసరమైన ప్రాజెక్టును పూర్తి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది.కేంద్రం నుంచి నిధులు ఎలా తీసుకురావాలో మాకు తెలుసు. మాకు సలహాలు అవసరం లేదు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన పని రాష్ట్ర ప్రభుత్వం చేయాలి రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పరిపాలనా అనుమతులను వెంటనే ఇప్పించాలి. అనుమతులు ఇవ్వకపోతే త్వరలోనే పెద్ద ఎత్తున పోరుబాట చేపడతాం. మాధవ్ నగర్ ఆర్ ఓబి పూర్తయ్యే వరకు పోరాటం కొనసాగిస్తాం అని ఎంపి ప్రకటనలో తెలిపారు.

## రికవరి ఏజంట్లపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : నిజామాబాద్ నగరంలోని ఫైనాన్స్ బకాయిల కోసం వచ్చిన వారిపై కత్తిపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు 6వ టౌన్ ఎస్ హెచ్ వో సందీప్ తెలిపారు. నగరంలోని ఆటోనగర్ కు చెందిన షేక్ సబి ఇంటికి వచ్చిన ఆర్ బిఎల్ ఫైనాన్స్ కంపెనీ, సటిన్ క్రెడిట్ కేర్ లిమిటెడ్ వారు డబ్బులను రికవరీ చేయడం కోసం వచ్చారు. వాళ్ళ వదిన కు నెల వారి ఫైనాన్స్ డబ్బులు కట్టమనీ అడుగుతుండగా ఆ సమయం లో షేక్ సబి ఫైనాన్స్ వారికి ఎందుకు డబ్బులు కట్టాలని, వారిలో ఎవరినైనా చంపేస్తే ఫైనాన్స్ డబ్బులు కట్టవలసిన అవసరం ఉండదనే ఉద్దేశ్యంతో ఇంట్లో ఉన్న ఒక కత్తి తీసుకుని వచ్చి ఫైనాన్స్ కంపెనీ వారిని కత్తితో పొడవగా రాకేశ్, రాజులకు ఇద్దరికీ గాయాలయ్యాయి. వారు భయంతో అక్కడి నుండి పారిపోతుండగా వారిని మరోసారి డబ్బుల కోసం మా ఇంటికి వస్తే చంపేస్తానని బెదిరించిన షేక్ సబిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.